

# కనపడని లోటు

"అమ్మా! సుమతి వచ్చింది!" అని, అప్పుడే వీధిమెట్లెక్కి వస్తున్న సుమతిని చూచి, నేనే మొట్టమొదట చూశానన్న గర్వంతో అమ్మకు వినపడేలా అరిచాను. వంటపనిలో వున్న అమ్మ "నిజంగా వచ్చిందా నా చిట్టితల్లి?" అంటూ వచ్చి సుమతిని కుశలప్రశ్న పరంపరలతో ముంచేసింది. సుమతి వాటన్నిటికీ సమాధాన మివ్వకుండానే, ఇంట్లోకి నడిచింది.

రాత్రి భోజనాలయ్యాక, నాన్న పడక కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. అమ్మ, నాన్న కాళ్ళదగ్గర కూర్చుని నాన్నకు తమలపాకులు చుట్టి ఇస్తున్నది. చిన్నచెల్లి మోకాళ్ళపై చేతుల నానించి రెండు అరచేతులలోనూ తలనుంచి, లైటు దగ్గర ఆడుకొంటున్న పిల్లలవంక చూస్తూ ఆలోచిస్తున్నది. పెద్దచెల్లి కామేశ్వరి మంచంపై కూర్చుని తన ఆర్నెల్ల కూతుర్ని జోకొట్టుతున్నది. నేను మా అమ్మకు, చిన్నచెల్లికీ మధ్య కూర్చుని, మోకాళ్ళపై రెండు చేతులు దండలాగ కట్టుకొని, చిన్నచెల్లి వంక చూస్తూ ఆలోచిస్తున్నాను. సంక్రాంతి యింకా మూడు రోజులుంది. అల్లుళ్ళెవరూ పండక్కి రాలేదు. సుమతి పెళ్ళయి రెండేళ్ళకు పైగా అయినా, భార్యాభర్తలు ఒక్కసారీ రాలేదు. అసలు సుమతి పెళ్ళయిం తర్వాత, భాస్కరం రాకపోయినా పండక్కి రావటం ఇదే మొదటిసారి.

"అయితే నువ్వతనితో తగవు పెట్టుకొని రాలేదుకదా!" ఆత్రంతో అడిగారు నాన్న పేపరు చదువుతూనే.

"లేదు నాన్నా! పండక్కి రమ్మని మీరు రాసిన ఉత్తరం ప్రకారం, నేను కూడా పెళ్ళయి రెండేళ్ళయినా పుట్టింటికి ఒక్కసారయినా వెళ్ళలేదనికూడా చెప్పి, రమ్మని

## పూర్వాషాఢ

బ్రతిమిలాడాను. కానీ కంపెనీవారు శెలవు ఇవ్వలేదుట. అయితే పోనీ నేనైనా వెళ్తానన్నాను. సరేనన్నారు. తనే స్టేషనుకు వచ్చి, రైలెక్కించారు. అక్కడ "ఎన్నాళ్లుండమంటారు" అని అడిగాను. "నీ ఇష్టం" అన్నారు. "సరే" అని వచ్చాను" అంది సుమతి వాళ్ళిద్దరి మధ్యా పెద్ద తగవేమీ లేదన్నట్టు.

"ఏమోనమ్మా! ప్రేమించావన్నావు. పెళ్లి చేసుకుంటానన్నావు. సరేనని చేశాం. కాపురం బాగా లేదంటావు. కారణం నీకే తెలీదంటావు. ఇదంతా చూస్తుంటే నాకు మతిపోతూంది." అని వాపోయింది అమ్మ.

కాక మరి! ప్రతి తల్లికీ ఆఖరి బిడ్డమీద మక్కువ ఎక్కువ. అందులోనూ ఆ బిడ్డ ఆడపిల్లయితే వేరే చెప్పాలా! తన కూతురు కాపురం తన కూతురుకే బాగా లేదంటే, ఏ తల్లికి మాత్రం మనస్సు బాగుంటుంది?

మర్నాడు ఎవరూ లేకుండా చూసి, చెల్లిని దగ్గరకు చేరదీసి అడిగాను—"అసలు మీ ఇద్దరి మధ్యా గొడవేమిటి"ని. అమ్మతో తన కాపురం ఏమీ బాగా లేదని, కొంతకాలంపాటు పుట్టింటదగ్గరే వుంటాననీ చెప్పింది దానికి గల కారణం ఏమిటో వివరంగా తెల్సుకుందామని అడిగాను.

"అదికాదు పెద్దక్కా. ఈ రెండేళ్ళ కాపురంలోనూ, నేను ఆశించిందేదో నాకు లభించలేదని మాత్రం నాకు బాధ," అంది ఆ లభించనిదేదో తనకూ తెలీనట్లుగా.

"అసలు నిన్నతను, ప్రేమతో, దయతో, ఆదరాభిమానాలతో ఇదివరకటిలాగ చూస్తున్నాడా?"

"ప్రేమ, దయా, గౌరవం, ఆదరాభిమానాలకేమీ లోటు ఉండదక్కా. పెళ్లి కాముందు ఎలా చూసేవారో, ఇప్పుడూ అంతే."

# ★ కనబడని లోటు ★

"ఎప్పుడైనా సినిమాలకి షికార్లకి వెళ్తుంటారా?"

"ఆఁ! పాపం ఆ విషయంలో అతన్నేమీ అనుకోకూడదక్కా. వచ్చిన ప్రతి సినిమాకీ వెళ్తుంటాం. అప్పుడప్పుడూ షికార్లకి కూడా వెళ్తాం."

"భాస్కరం ఎప్పుడైనా తన స్నేహితుల్ని ఇంటికి తీసుకవస్తుంటాడా?"

"ఆఁ! తన స్నేహితులందరికీ నన్ను బాగా పరిచయం చేశారు. వాళ్ళతో నేను బాగా మాట్లాడుతుంటాను. సిగ్గుతో ఒక మూల కూర్చోకుండా, అలా వాళ్ళతో మాట్లాడుతూన్నందుకు అతని కెంతో ఆనందం."

"నీ కేవన్నా చీరగాని, నగగాని కొనమంటే కొంటాడా?"

"బట్టలు, నగలవిషయంలో పెత్తనమంతా నాదేనక్కా. నాకు కావలసిన బట్టలు నేను కొనుక్కోటమే కాక, అతనికి కావలసినవి కూడా, నేనే కొంటాను. ఈ విషయంలో అతన్నేమీ అడగక్కరలేదు. నేను, తనకు కొన్న బట్టలన్నీ తనకు నచ్చుతాయి. ఎంతో బాగున్నాయంటారు."

"ఎలాగ అడుగుతున్నందుకు ఏమీ అనుకోకు. పెద్దదాన్ని, నీ మంచికోసమే..." భాస్కరానికి ఎవరైనా స్నేహితురాళ్ళున్నారా?"

"అతనికి వేరే స్నేహితురాళ్ళు లేరక్కా. నా స్నేహితుల్లో కొంతమంది, అంటే, నా క్లాసుమేట్సు మాత్రమే వాళ్ళకీ తెలుసు. వాళ్లంటే అతనికి ఏమీ యిష్టం ఉండదు. వాళ్లతో ఎప్పుడూ సరిగ్గా మాట్లాడనయినా మాట్లాడరు."

"భోజనాల విషయంలో ఏమైనా అడుతూంటాడా?"

"పాపం ఏమీ అనరక్కా. సాధారణంగా నేను చేసేవంటలన్నీ బాగున్నాయనే అంటారు. ఎప్పుడైనా, ఏకూరయినా, బాగుండకపోయినా, లేకపోతే ఉప్పు ఎక్కువ, కారం ఎక్కువ, తక్కువ వగానీ అయితే, ఆరోజు తప్పకుండా. కూర బాగు లేదనో, ఉప్పెక్కువనో. కారం ఎక్కువనో తక్కువనో చెప్పేస్తారు. అలాంటప్పుడు నన్నేమీ కోప్పడరు. పైగా, అలాగ కూర పాడుచేసినప్పుడు, ఇకమీదట అలా పాడుచేయకుండా కొన్ని కొన్ని సలహాలు కూడా యిస్తూంటారు."

"భాస్కరం యింట్లో లేనప్పుడు నీవేం చేస్తూంటావు? నీ కెలా తోస్తుంది?"

"ఉదయం అతను ఆఫీసుకెళ్లాక, వంట చేస్తాను. వంటయిపోయాక, నాకేమీతోచదక్కా. పక్కింటి పిన్నిగారుంటే, వారితో కాస్సేపు కాలక్షేపం జరుగుతుంది. లేకపోతే ఏదో వస్తువు పోగొట్టుకొన్నదానిలాగ, అలాగే ఆలోచిస్తూంటాను."

"పుస్తకాలేవీ చదవవా?"

పెళ్లి కాకముందు బోలెడన్ని నవలలు చదివేది. మరి పెళ్లియాక ఏమీ తోచదంటే, నాకు అనుమానం వేసి అడిగాను.

"ఏమీ చదవనక్కా. పెళ్లయాక ఎప్పుడూ చదవాలని కుతూహలం కలగలేదు. చదవాల్సిన అవసరంకూడా నాకెప్పుడూ కనపడలేదు. ఇదివరకు నవలలు చదవాలని ఉండేది. చదివిన కొద్దీ చదవాలని ఉండేది. పెళ్లికాకముందు నవలలు చదివే. దృఢంగా, విశాలంగా, కొన్ని ఊహాసౌధాలను నిర్మించుకొన్నాను. నేను కోరుకొన్న వ్యక్తిని నేను పెళ్లిచేసుకొన్నాక, ఆ సౌధాలలో విలాసంగా విహరించాలని అనుకొని, నవలలు చదివేదాన్ని. అప్పుడే, నా సౌధాలకిముందు విశాలమైన విహార వనములను కూడా పెంచేను. నా సౌధాలన్ని రాజబాటలోనే నిర్మించుకొన్నాను. నే ననుకొన్నట్లుగా, ప్రత్యేకంగా నీ కృషివల్ల భాస్కరాన్ని వివాహమాడేను. పెళ్ళికాకముందు, యీ ఊహాసౌధాలను నిర్మించుకోగా, పెళ్లియాక కూడా నాకు ఇక అలాగ ఊహాసౌధాలను నిర్మించుకోవలసిన అవసరమేముంది? అందుకే నేను నవలలు చదవటం మానేశాను. పెళ్లియిందికనుకనే, నాకు యిక ఊహావ్యక్తితో తిరగవలసిన అవసరం లేదనే, నవలలు చదవటంలేదు. కాని అక్కా! పెళ్లియాక నా ఊహాసౌధాలలో, నే ననుకొన్నట్లుగా, నే నతనితో విలాసంగా విహరించలేకపోతున్నాను. పెళ్ళికాకముందు నిర్మించుకొన్న భవనాలు యిప్పుడు కాళీగా మరీ విశాలంగా ఉన్నట్లు కనపడుతూంటాయి. పెళ్ళికాకముందు, ఇరుకని, విశాలంగా లేవని అనుకొన్న విహార వనాలే యిప్పుడు, విశాలంగా ఉన్నట్టున్నాయి. ఆ వనాల్లోనూ భవనాల్లోనూ నాకు ఎప్పుడూ ఏదో వెలితి కనపడుతూ వుంటుంది. ఇప్పుడా భవనాలను కూల్చలేను. క్రొత్తవి, చిన్నవి కట్టుకోలేను. పెళ్ళికాకముందు, నేనూహించినట్టుగా, ఆ పెద్ద భవనాల్లో, మేమిద్దరం విలాసంగా నివసించలేమని వినిపిస్తూంటుంది." అంటూ, అదోరకం పిచ్చిదానిలాగ, చెక్కిళ్ళమీదనుండి కన్నీళ్ళు కారుస్తూ, చెప్పి, తనతల నా వళ్లో దాచేసుకుంది.

* * *

సంక్రాంతివెళ్ళి అప్పుడే నాల్గు నెలలైంది. పండగ వెళ్ళిన వెంటనే, నేనూ నా యింటికి వచ్చేశాను. సుమతి కరించిన ఆలోచనలే నాకు యీ నాల్గు నెల్లోనూ, మా ముగ్గురి సంసారాలు చూస్తూంటే, నాకు, విచిత్రమయిన ఆలోచనలు వస్తూంటాయి.

మా ముగ్గురి అక్కచెళ్ళెల్లలోనూ, నేను పెద్దదాన్ని. పెద్ద చదువుకొన్నదాన్ని కాకపోయినా, ఇంటరు పూర్తిచేశాను. లోకజ్ఞానం ఉందని, సంఘసంస్కరణాభిలాషి నని మాత్రం చెప్పుకోగలను. మావారు కూడా అంతే. మా యిద్దరి మనస్తత్వాలూ చాలవరకూ, ఏకీభవిస్తాయి మా సంసారం, ఏ వడుదుడుకులూ లేకుండా, శాంతంగా సాగిపోతుంది. మాకు ఒక్కడే కొడుకు. రెండేళ్ళవాడు. పేరు రవి.

ఇక పెద్దచెల్లి కామేశ్వరి పెద్ద చదువేమీ చదవలేదు. హైస్కూల్లో చదువుతూండగానే, దానికి పెళ్ళయింది. దానిభర్త కూడా, అంతగా చదువుకోలేదు. ఉద్యోగస్థుడు కాడు. వ్యవసాయం చేస్తూంటాడు. దానికిప్పుడు, రెండేళ్ళ కొడుకూ, ఆర్నెల్ల కూతురూ ఉన్నారు.

చిన్నచెల్లి సుమతి సంసారం విషయంలో అలాగ జరగలేదు. సుమతికూడా, నాలాగే, ఇంటరు చదివింది. భర్త భాస్కరరావు కూడా ఇంటరు చదివాడు. ఇప్పుడు విశాఖపట్నం కాల్టెక్సులో 'అపరేటరు' గా 800 రూపాయలమీద ఉద్యోగం చేస్తూన్నాడు. ఇంటరు చదివిన తరువాతే యిద్దరికీ పెళ్ళయింది. ఇద్దరూ సమవయస్కులే. వాళ్ళ పెళ్ళయి రెండేళ్ళ పైగా అయింది. ఈ రెండేళ్ళ కాపురంలోనూ, సుమతి, తను ఆశించినదేదో తనకు లభించలేదని మాత్రం ఆవేదన పడుతూన్నది.

---

భర్త (దుబారా ఖర్చు చేస్తున్న భార్యతో)—ఏమేవ్! నేను ఎంత కష్టపడి ఇంత డబ్బు సంపాదించానో తెలుసా?

భార్య: ఈ ఆస్తంతా, మీకు మీ మేనమామ వదలి వెళ్లాడు గదండీ?

భర్త: అవుననుకో! ఐతే దాన్ని ప్లీడర్ల వద్దనుండి తెచ్చేటప్పటికి ఎంత కష్టపడాల్సి వచ్చిందో తెలుసా?

సావిత్రి, అనంతపూర్.

---

సుమతి ఇంటరు చదువుతూన్నప్పుడు, నేను కూడా పుట్టింటిదగ్గరే ఉండటం తటసించింది. అప్పుడు నాకు వంటో బాగుండక పోవడంచేత. నేను పుట్టింటికి వచ్చేశాను. సుమతి ఇంటరు చదువుతూన్నప్పుడే భాస్కరాన్ని ప్రేమించింది నేనుకూడా పుట్టింట దగ్గరే ఉండటంచేతనూ, నా మనస్తత్వం దానికి బాగా తెలుసుండటం చేతనూ, ఎలాగైతేనేం, మెల్లిగా భాస్కరాన్ని నాకు పరిచయం చేసింది. భాస్కరం గూర్చి అన్ని విషయాలూ బాగా తెల్సుకొన్నాక. వాళ్ళ కెలాగైనా పెళ్ళయ్యేలాగ చూడాలని నిశ్చయించుకొన్నాను. నేననుకొన్నట్టే, వాళ్ళిద్దరికీ, పట్టుపట్టి పెళ్ళి చేయించాను ఇద్దరి మనస్తత్వాలు ఒకళ్ళకి బాగా తెలుసు నే నక్కడున్న రెండు సంవత్సరాల్లోనూ, భాస్కరం నాకు చాల దగ్గరబంధువులాగయ్యాడు. నేనంటే అతనికి మంచి గౌరవం, అభిమానం. పెళ్ళికాక ముందు, తరచూ ముగ్గురం కలుసుకొని మాట్లాడుకొనేవాళ్ళం. అప్పుడప్పుడూ, మాకు జరిగిన సంభాషణలు యిప్పుడు జ్ఞప్తికి తెచ్చుకోడం, భాస్కరాన్ని పరిశీలించి ఆలోచించడానికి, ఎందుకైనా మంచిది

ఒకసారి, అతన్ని నేను 'మీ నాన్నగారెటువంటివారు?' అని అడిగేను.

"మా నాన్నగారు కూడా నాలాంటి ఉద్దేశాలు కలవారే ఎవరి జీవనానికి కావలసిన ధనం వాళ్ళే సంపాదించుకోవాలంటారు. తన జీవనానికి కావలసింది తనే సంపాయించుకొంటారు. నేను సంపాయించే డబ్బులో తనకొక్క కాని కూడా పంపనక్కరలేదంటారు. పైగా, మా నాన్నగారి ఉద్దేశంలో, పెళ్ళిళ్లలో కట్నం, వగైరా బహుమతులు పుచ్చుకోడం కూడా తప్పే."

"అయితే, నీ పెళ్ళి, కట్నం పుచ్చుకోకుండా చేస్తారన్నమాటే" అన్నాను.

"మా నాన్నగారి ఉద్దేశం ప్రకారం, నా పెళ్ళి గురించి అయ్యే ఖర్చు అంతా నేనే భరించాలి. కట్నం పుచ్చుకోకూడదు. నా విషయమై, ఒక్క [illegible] చెప్పించడం తప్ప, మరేరకమూ ఖర్చు చేయకూడదు. అలాగే. పెళ్ళయాక, ప్రతినెలా, వారికేమీ డబ్బు పంపనక్కరలేదు."

"అయితే. నీ ఉద్దేశం ప్రకారం, అత్తవారినుండి ఏ విధంగా కూడా. డబ్బుగాని బహుమతులు గాని తీసికోకూడదన్న మాట."

"అవును. ఏమీ ఆశించకూడదు. పెళ్ళయాక పండగలకి వచ్చి అత్తమామల నెత్తికెక్కడం కూడా తప్పే." అన్నాడు.

"అయితే నీ పెళ్ళయిన తర్వాత, నీ భార్యను తీసుకొని, యింక, పండగలకి రావన్నమాటే!" అన్నాను నవ్వుతూ.


"ఎప్పుడైనా, తప్పనిసరైతే తప్పించి అత్తమామా నేనూ రాను. నా భార్య కిష్టమయితే. తను వెళ్తుంది పండగలకి, నేను మాత్రం వెళ్ళను."

ఇంతటి మనస్తత్వంగలవాడు గాబట్టే తను ప్రేమించిన వ్యక్తిని తండ్రితో చెప్పి పెళ్ళి చేసుకోగలిగాడు. అటువంటి స్వభావంగల భాస్కరంతోటి కాపురంలోనే, సుమతికి ఏదో లోటు కన్పిస్తూందట. భాస్కరం చాల తెలివైనవాడు కూడా.

ఇద్దరూ అన్యోన్యంగా లేరనుకోటానికి వీల్లేదు. సుమతే చెప్పిన్నది వాళ్ళలాగ ఉండేను. ధనం సహాయం లేదనుకోటానికి వీల్లేదు. వచ్చే మూడొందలూ ఆ రెండు ప్రాణాలకే. పోనీ, భాస్కరం దాన్ని స్వేచ్ఛగా తిరగనివ్వడం లేదనుకోటానికి కూడా తావులేదు. తనే షాపుకి వెళ్ళి భాస్కరానిక్కూడా బట్టలు కొంటుంది. ఇద్దరూ షికార్లకి, సినిమాలకి వెళ్తుంటారు. నగలు కొనుక్కోడానికి కూడా దానిదే పెత్తనమంత. అతనేమీ అడ్డురాడు. అత్తమామల పోరు కూడా లేదు మద్రాసులాంటి పెద్దపట్నం కాకపోయినా, విశాఖపట్నం పల్లెటూరుమాత్రం కాదు కదా!

పెద్దచెల్లి సంసారాన్ని చిన్నచెల్లి సంసారంతో పోల్చిచూస్తే పెద్దచెల్లి సంసారమే నయమనిపిస్తూంది. పెళ్ళిచేసుకోడానికి ముందు "ప్రేమించుకోటం" జరగలేదు. కట్టుకొన్న భర్తతో, హాయిగా కాపురం చేస్తూంది. దానికి అత్తమామలున్నారు. ఇంట్లో దాని పెత్తనమేమీ పనికిరాదు. చిన్నచెల్లిలాగ, కోరిన వస్తువుని కొనుక్కునే 'హక్కు' దీనికిలేదు. భర్తతో సినిమాకి వెళ్ళే తప్పు! ఉంటున్నది పల్లెటూరు. భర్త సంఘసంస్కరణాభిలాషి కాడు. ఉద్యోగంలేదు. వ్యవసాయమే అయినా, దాని కాపురం, ఏ ఒడుదుడుకులూ లేకుండా శాంతంగా పోతూంది.

పెద్దచెల్లి ఉద్దేశంలో, ఈ లోకంలో ఎలాగ పుట్టాము కాబట్టి బతకడం తప్పదు. అందరిలాగే తనూ బతికేయొచ్చు. తను వేరే కోరుకోవలసిందిలేదు. చిన్నచెల్లి ఉద్దేశంలో, ఈ లోకంలో పుట్టడం, బతకడం అంతా ఒక అదృష్టం. బతికినంతకాలం, జీవితాన్ని ఒక కళగా అనుభవించాలి. నాయికా నాయకులు. జీవితాన్ని సార్థకం చేసుకోవాలి. గులాబీ పువ్వులాగ వికసించడం, వాడిపోవడంలో ఏమీ గొప్పతనం లేదు అయితే, పెద్దచెల్లి సంసారం ఏ ఒడుదుడుకులూ లేకుండా ఉండటానికీ, చిన్నచెల్లి సంసారంలో ఏదో లోటు కనబడానికీ కారణం చిన్నచెల్లి ప్రేమించి పెళ్లిచేసికోడమా? అయితే, చిన్నచెల్లిలాంటి ఉద్దేశాలున్న వాళ్ళందరికీ, అలాగ ప్రేమించి పెళ్ళిచేసికొన్న వాళ్ళకీ ఇలాగే ఏదో లోటు కనపడుతూన్నదా? లేదు అలాగైతే ఎంతమంది ప్రేమించి



చిత్రం: యం. వి. యస్. రావు, భువనేశ్వర్.

# ★ కనబడని లోటు ★

పెళ్ళి చేసికొని, హాయిగా కాపురం చేసుకోవటం లేదు? దీని కంతటికీ కారణం, సుమతి భాస్కరాన్ని గాఢంగా ప్రేమించడమే ననుకొంటాను. ఎలాగూ, ఇవ్వాళ భాస్కరం వస్తాడు కదా. అతనితో కూడా మాట్లాడి, నేననుకొన్నదగాని నిజమైతే, దానికి తగిన 'మందు' వెతకాలి ఇలా ఆలోచిస్తూండగానే, పోస్టుమేన్ వచ్చి, ఒక కవరిచ్చి వెళ్ళిపోయాడు, భాస్కరం రాశాడు. నా పేరిటే.

ప్రియమైన వదినకు,

నేను, ముందుగ నిం ఈ త్తిరం ప్రకారం, సెపటికి, అక్కడికి రావటం లేదు వదినా, ఇంకో ఇద్దరిని, స్పెషల్ గా, ట్రయినింగుకు పంపుతున్నారు. అందుచే, నేను, అక్కడికి వచ్చేందుకు రెండు రోజులు ఆలస్యమవును.

నమస్కారములతో,

భాస్కర్.

భాస్కరం రాసినట్లుగానే రెండు రోజుల తరువాత వచ్చాడు. సుమతిగురించి. అతన్ని కూడా అడిగాను. అతను కూడా సుమతి చెప్పినట్లే చెప్పాడు. వాళ్ళిద్దరి మధ్యా, ఏ విధమైన మనస్పర్థలూ లేవన్నాడు.

"నీకు ఎప్పటినుండి ట్రైనింగు?"

"నాకు కొంచెం యింకో నాలుగురోజులుంది శెలవు అయిపోయాక ట్రెయినింగుకి వాళ్ళే పంపిస్తారు. మూడు సంవత్సరాలుంటుంది."

"భాస్కర్, మీ యిద్దరూ చెప్పిందీ విన్నాను. మీ యిద్దరిలోనూ ఏ లోపం లేదు. కానీ మీ దాంపత్యంలో, సుమతికి ఏదో లోటు కనిపిస్తూంది దన్నది. అది నిజమే. దానికి కారణం ఎవ్వరూ కాదు. మీ యిద్దరిలో కూడా. ఏ తప్పులేదు" అన్నాను ఏదో నాపన్యాసకురాలిగా.

"మా యిద్దరిలో కూడా ఏ లోపం లేకుండానే, సుమతికి ఏదో లోటు కనపడడానికి కారణ మేమిటి?"

"భాస్కర్. నీకంటే నేను. బాగా కాకపోయినా సుమారు తొమ్మిదేళ్ళు - పెద్దదాన్ని. నీకంటే నాకు ప్రపంచానుభవం ఎక్కువ. నేనూ ఇంటరు చదివాను కదా! పైగా, నాకు స్త్రీల మనస్తత్వాలను గూర్చి నీకంటే బాగా తెలుసు, సుమతి మనస్తత్వం, అది పెళ్ళికాకముందెలా ఉండేది. కూడా నాకు తెలుసు. నాకున్న అనుభవాన్ని బట్టి, మీ యిద్దరి దాంపత్యంగురించి ఒక అభిప్రాయానికి వచ్చాను. బహుశా, నా అభిప్రాయానికి రావటంలో పొరపాటు లేదనుకొంటాను" అన్నాను. భాస్కరం. అలాగే ఏమీ మాట్లాడకుండా, నా వంకే చూస్తున్నాడు.

"మీ పెళ్ళి కాకముందు జరిగిన సంఘటనలన్నీ ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకో భాస్కర్. దాన్నిబట్టి, సుమతి నిన్నెంత గాఢంగా ప్రేమించిందో నీ కర్థం చేసుకోగలననుకుంటాను. సుమతి నిన్ను ప్రేమించినట్లు, మరెవ్వరినీ ప్రేమించలేదు. తన ప్రాణమైనా, దానికి అంత తీపిగా కనపడలేదు. పెళ్ళి కాకముందు, నిన్నెలాగ ప్రేమించిందో. పెళ్ళయిన తర్వాత కూడా అలాగే ప్రేమిస్తూ ఉన్నది. పెళ్ళయిన తరువాత నీవు పండక్కి రాకపోతే, తనూ రాలేదు నిన్ను విడిచి, అది ఒక్కక్షణం కూడా సంతోషంగా గడపలేదు. పెళ్ళయి రెండేళ్ళపైగా అయినా, దానికి మీ దాంపత్యంలో ఏదో లోటు కనపడడానికి కారణం అది నిన్నొక్కడినే ప్రేమించటమే అంటూ ముగించాను.

'సుమతి నన్నొక్కడినే ప్రేమించటం కూడా, ఒక తప్పేనా?" అని అడిగాడు భాస్కరం జాలిగా.

"తప్పుకాదు భాస్కర్. సుమతి నిన్నొక్కడినే ప్రేమించి. తన మనస్సును నీ కర్పించి. తిరిగి ఆ మనస్సును తిప్పలేక పోవటమే సుమతి చేసిన పొరపాటు తన మనస్సు నంతటినీ, నీపై కేంద్రీకరించటమే దానికి కనపడుతున్న లోటుకు కారణం. ఇప్పుడు మనం, దాని మనస్సును, ఏవిధంగానైనా ఇతరవస్తువు మీదికి త్రిప్పగలిగామంటే. సుమతికి తన కాపురంలో, ఏ లోటూ కనపడదు పోనీ, పిల్లలైనా పుట్టి ఉంటే. దాని మనస్సు పిల్లలమీదకైనా పోయి ఉండేది"

"అయితే, ఇప్పుడు నేను చేయగలిగిందేమిట?"

"నువ్వెలాగూ ట్రెయినింగుకి, పైపూళ్ళకి వెళ్తున్నావు. అంటే సుమతి, నువ్వు, ఆ మూడు సంవత్సరాలూ చూడలేకున్నమాట. ఇప్పుడు నువ్వు మూడు సంవత్సరాలూ సుమతికి ఒక్క ఉత్తరమయినా రాయకు. అసలు నీ విక్కడున్నది సుమతికి తెలియనివ్వకు. నీవు వెళ్ళిన తర్వాత, సుమతిని 'మేనకా' యిక్కడికి తీసుకవచ్చి బి. ఏ. చదివిస్తాను. ఆ తరువాత. అంటే, మూడో సంవత్సరము. ఏదైనా ఉద్యోగం చేస్తుంది. ఇక్కడే ఉన్న కాలంలో దాని మనస్సును అది తన చదువుమీద పెట్టక తప్పదు. తరువాత ఉద్యోగం. చిట్టిబాబు రవిని సంరక్షించటం కూడా దానికే అప్పచెప్తాను. ఇవన్నీ కాకుండా, యింకా మహిళా మండలి మొదలైనవి ఉన్నాయికదా! వీటన్నిటమీదకీ దాని మనస్సును అది త్రిప్పక పోదు" అన్నాను.

"మూడు సంవత్సరాలూ సుమతి క్షేమ


# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనదివ్యాధి. శరీరాన్ని గుల్లచేయకమేకాకుండా యీ వ్యాధి. తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు ఆపన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమను యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము. కాళ్లలో నమ్మిరి. నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పైలక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం. ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు. కాళ్ళలో నరముల యీకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు. కంటిపొరలు, తీయ గడ్డలు. రాచపుండ్లు. యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు మొన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి. అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, ధ్యాతావిత ఔంముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు పూర్తిగా నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

దర: 50 మాత్రల సీసా రు. 6.75

ప్యాకింగు పోస్టేజి ఉచితము

లభించు స్థలము

Venus Research Laboratory (A. P. W)
P. O Box No. 587,. Calcutta.




పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణా

స్త్రీల టానిక్

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్ మద్రాసు-17



# "స్వర్గమందలి సుగంధము"

కవి మహాశయుడు స్వర్గమందలి సుగంధము అని వర్ణించియున్నట్టి గులాబీ పరిమళము దివ్యముగా తిరిగి వశపర్చుకొబడి సబ్బులలో రాజా యనదగు పెద్ద-సైజు గోద్రెజ్ నం. 1. యందు యంత్రమూలమున ఇమడ్చబడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతోపాటు ఈ **మొదటి** కూరగాయల నూనె టాయిలెట్ సబ్బుయందలి సాంప్రదాయంగా పరిశుభ్రపర్చునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధినొందింపజేసినవి.

**గోద్రెజ్ నం. 1. టాయిలెట్ సబ్బు**
అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశీ




డాక్టర్. రవీంద్రనాథ్ టాగూర్:

"ఏ విదేశీసబ్బున్ను గోద్రెజ్ కంటె శ్రేష్ఠమైనది కాదు అని నే నెరుగుదును; మరియు నేను గోద్రెజ్ సబ్బులను వాడుటయే ముఖ్యంగా ఎన్నుకొన్నాను."

ISTMA గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ హామీయిస్తాము


# కనబడని లోటు

సమాచారాలు తెలీకుండా ఉండడం కష్టం కాదా?" అనడిగాడు అదోకరకం చిక్కుకొ.

"సుమతి క్షేమ సమాచారాలు నా కెప్పటికప్పుడు నేను ఉత్తరాలద్వారా తెలుసుకుంటూంటాను. నీవు మాత్రం నీ క్షేమ సమాచారాలు వారి ఆఫీసు అడ్రసుకు రాస్తూ ఉండు. మూడు సంవత్సరాలూ అయిన తర్వాత, మళ్ళీ ఎప్పటిలాగ నువ్వు సుమతిని తీసుకెళ్లొచ్చు."

"సరే అలాగా నీమాట నే నెప్పుడు కాదన్నాను?"

* * *

ప్రియమైన అక్కయ్యకు.

నేను, మూడు సంవత్సరాల తరువాత, మళ్ళీ అతనితో కాపురం చేస్తూ అప్పుడే నాలుగు నెలలపైగా గడిపాను. ఈ మూడేళ్ళలోనూ నన్ను బి. ఏ. చదివించి, ఉద్యోగంలో ప్రవేశపెట్టిన నిన్ను ఏవిధంగా అభినందించాలో తెలియడంలేదు.

ఇప్పటి మా దాంపత్య జీవితం చాల ఆనందంగా ఉంది. ఇదివరకులాగ నాకు మా కాపురంలో ఏవిధమైన లోటూ కనపడటంలేదు. నేను కోరుకొంచినదేదో నాకు లభించలేదని ఇదివరకు బాధపడే దాన్ని. కాని యిప్పుడు అలాగ అనుకొంటి నేను పొందనిదేమీ లేదు. పెళ్లి కాకముందు నేను నిర్మించుకొన్న ఊహాసౌధాలూ, పూలబాటలూ, ఈ మూడేళ్ళలోనూ మాయమై పోకుండా ఉన్నాయి. కానీ యిప్పుడవి ఎక్కువ విశాలంగా గాని, ఎక్కువ ఇరుకుగా గాని లేకుండా ఉన్నట్లు కనపడుతున్నాయి. పూర్వం ఎప్పుడూ ఏదో వెలితి కనపడుతూండేది. కాని యిప్పుడదేమీ లేదు.

ఈ మూడేళ్ళలోనూ, నేను ఎక్కడ ఉన్నానో తెలియనివ్వకుండా, ఒక్క ఉత్తరమైనా రాయకుండా ఉన్నందుకు, మొట్టమొదట నామీద కోపగించారు. కానీ, నీవు నా క్షేమ సమాచారాలు తెలుపుతూ, అతనికి రాసిన ఉత్తరాలు చూపి అర్థమైపోయారు. నీ ఉద్దేశాన్ని చాలవరకు అర్థం చేసుకోగలిగారు.

ఇదివరకటిలాగ ఏ విధమైన చికాకులూ కనపడటంలేదు. రవి చేసే అల్లరి కూడా ఉన్నంతవరకు సందడిగా ఉంది. రవి నీదగ్గరికి రావాలంటున్నాడు. వాళ్ళమ్మ వంట్లో బాగుండక పోవటంచే, మహిళామండలి కార్యదర్శిగా ఎక్కువగా కృషి చేయలేక పోతున్నాను. నీకిష్టమైన పుస్తకాలు పంపుతాను. ... వీలుంటే అక్కడికి వస్తాం

నీ ప్రేమాభిమానములను కోరుకొన్న
నీ చెల్లెలు, సుమతి. ★